క్లుప్తంగా

రోటరీ క్లబ్‌కు ప్రత్యేక గుర్తింపు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రోటరీ క్లబ్ చేస్తున్న సేవలకు ఇంటర్నేషనల్ అవార్డు వచ్చినట్లు క్లబ్ అధ్యక్షుడు సతీష్ సాహు, కార్యదర్శి ఆకుల విశాల్ తెలిపారు. సంవత్సర కాలంలో విద్య, వైద్యం, ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణం వంటి అంశాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించటంతో ఈ అత్యున్నత పురస్కారం దక్కిందన్నారు.

కొనసాగుతున్న నిరసన

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కొద్దిరోజులుగా తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులు చేపట్టిన నిరసన కార్యక్రమం బుధవారం కొనసాగింది. తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఎదుట 'ఓన్లీ స్లోగన్స్ టుడే' నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం మా ఆవేదనను అర్జీ రూపంలో స్వీకరించి అతి తొందరలోనే మాకు శుభవార్త తెలియజేస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న 1,335 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు.

సబ్‌సెంటర్ తనిఖీ



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మాధవనగర్ హెల్త్ సబ్ సెంటర్‌ను హెచ్‌ఈ స్వామి సులోచన బుధవారం తనిఖీ చేశారు. సబ్ సెంటర్‌లో ఏఎన్‌సీ, యూఐపీ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. అనంతరం ఆశాలు, ఏఎన్‌ఎంలకు ఇమ్యునైజేషన్‌పై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలో డీపీహెచ్‌ఎన్‌వో వినోద్‌కుమార్, డీసీఎం, ఏఎన్‌ఎం గంగామణి, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

అందుబాటులో ఆయుర్వేద వైద్యం



డిచ్‌పల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆయుర్వేద వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవడానికి ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ ఎస్.మాధవి తెలిపారు. డిచ్‌పల్లి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ముల్లంగి(ఐ) గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 120 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను అందజేశారు. సర్పంచ్ పాశం లావణ్య, ఎంపీటీసీ చిన్నోల్ల నర్సయ్య, ఉప సర్పంచ్ మురళి, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

దర్గాలో మాజీ మేయర్ ప్రార్థనలు



సుభాష్‌నగర్: నగరంలోని కోటగల్లీ హజరత్ సయ్యద్ అహ్మద్ హుస్సేన్ దర్గాలో ముస్లింలతో కలిసి మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ బుధవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గాలో జరుగుతున్న ఉర్సు కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ సబీర్ అలీ షాబాను సంజయ్ అభినందించారు. ముస్లింలను ఆలింగనం చేసుకుని ఆప్యాయంగా పలకరించారు.

దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలి

సుభాష్‌నగర్: నిజామాబాద్ కలెక్టరేట్ ముందు వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రూ.6 వేలకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నాలో ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఈ సమాజంలో దివ్యాంగులు ప్రతి నిత్యం వివక్షకు గురవుతున్నారని, కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చిందని, కానీ మర్చిపోయిందన్నారు. రానున్న ఎన్నికలలో అన్ని పార్టీలు వారి మేనిఫెస్టోలో రూ.6 వేల పెన్షన్ ఇస్తామని పెట్టాలని డిమాండ్ చేశారు. వీహెచ్‌పీఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ, నాయకులు ప్రమోద్ మాదిగ, సురేష్ మాదిగ పాల్గొన్నారు.

సీఎం చొరవతో ప్రాజెక్టులకు పునరుజ్జీవం

- ప్రతి ఎకరానికి నీరందించేందుకు చర్యలు
- అర్గుల్‌లో సాగునీటి దినోత్సవంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



అర్గుల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

జక్రాన్‌పల్లి: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో సాగునీటి ప్రాజెక్టుల పునరుజ్జీవనం చేయడం సాధ్యమైందని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ప్రపంచంలోనే మానవ నిర్మిత కట్టడాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతమని కొనియాడారు. బుధవారం జక్రాన్‌పల్లి మండలం అర్గుల్‌లో జిల్లా గురడి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సాగునీటి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రూరల్‌లో కొన్ని వేల కోట్లతో 250 చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టామన్నారు. అదేవిధంగా 13 చెక్ డ్యాంలను నిర్మించామన్నారు. ముఖ్యంగా కాళేశ్వరం 21 ప్యాకేజీ కింద కాలువ ద్వారా కాకుండా పైప్‌లైన్‌తో సాగునీటిని అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కొన్ని రూ.వేల కోట్లు ప్రభుత్వానికి భారమైనప్పటికి రైతులు భూములు కోల్పోకూడదన్న ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ పైప్‌లైన్ ఏర్పాటుకు అంగీకరించారని తెలిపారు. 21 ప్యాకేజీ కింద జిల్లాలోనే జక్రాన్‌పల్లి, వేల్పూర్ మండలాలకు మొట్టమొదటగా సాగునీరందించేందుకు ట్రయల్ రన్ నిర్వహించామన్నారు. ఈ ఖరీఫ్‌లో ప్రతి ఎకరానికి నీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఐడీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ కుంచాల విమల రాజు, జక్రాన్‌పల్లి జెడ్పీటీసీ తనుజా పాల్గొన్నారు.

వెంగల్పాడ్‌తండాలో ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

ఇందల్వాయి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ ఎన్నో నిధులు కేటాయిస్తున్నారని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. బుధవారం ఇందల్వాయి మండల్ వెంగల్పాడ్ తండాలో జగదంబ మాత సేవాలాల్ మహారాజ్ మందిరం వద్ద ధ్వజస్తంభానికి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రతిష్ఠాపన చేసిన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గానికి, మందిరాల నిర్మాణానికి, కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్ల కోసం రూ.64 కోట్లు నిధులు ఇచ్చారని తెలిపారు. మరిన్ని నిధుల కోసం సీఎం కేసీఆర్ అడిగానని, మంజూరు చేయగానే, వెంగల్పాడు గ్రామానికి మరిన్ని నిధులు మంజూరు చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో కూడా కేసీఆర్‌ని మరోసారి సీఎం చేసుకొని తండాలను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ రమేష్ నాయక్, చైర్మన్ సూర్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

గోసంగిల సమస్యలపై వినతి



సమస్యలు వివరిస్తున్న గోసంగి సంఘం నేతలు

సిరికొండ: జిల్లా గోసంగి కుల సంక్షేమ సంఘం నాయకులు బుధవారం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. గోసంగిల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయనకు విన్నవించారు. గోసంగి సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెల సాయిచరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయన్న, రాఘవులు, మోహన్, శంకర్, కిష్టయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు

ధర్పల్లి: మండల కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిధులను మంజూరు చేశారు. బుధవారం నగరంలోని తన నివాసంలో రూ.10 లక్షల ఎస్డీఎఫ్ ప్రొసీడింగ్ పత్రాలను ముదిరాజ్ సంఘం సభ్యులకు అందజేశారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ బంధు కింద రూ.10 లక్షలు అందించాలి



అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

సుభాష్‌నగర్: బీసీలకు, కులవత్తుల వారికి బీసీ బంధు పథకం కింద రూ.10 లక్షలు అందించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2014–15లో బీసీలకు సబ్సిడీ రుణాలని ఒక లక్షకు 80 శాతం, రూ.రెండు లక్షల నుంచి మూడు లక్షల వరకు 70 శాతం సబ్సిడీ ఇస్తామని ఇవ్వలేదని, 2018లోను ఓట్ల కోసం ఉత్తిత్తి హామీలు ఇచ్చి విస్మరించారని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ ఎన్నికల కోసం కులవృత్తుల వారికి రూ.లక్ష రుణం పేరిట సీఎం కేసీఆర్ మోసానికి తెరలేరన్నారు. బీసీలను అన్నిరంగాల్లో మోసం చేస్తున్న కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీ బందు ప్రవేశ పెట్టి రూ.10 లక్షలు అందజేయాలని లేకుంటే బీసీల కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీల శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కోడూరు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఇప్పకాయల కిషోర్, కార్యదర్శి సురేష్ బాబు, అసెంబ్లీ కన్వీనర్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన



విద్యార్థుల వివరాలు సేకరిస్తున్న ఉపాధ్యాయులు

సిరికొండ: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన లభిస్తుందని సిరికొండ హైస్కూల్ పీజీహెచ్‌ఎం సీతాదేవి అన్నారు. మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి విద్యార్థుల అడ్మిషన్లను నమోదు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించడానికి ప్రభుత్వం ఎన్నో రకాల వసతులను కల్పిస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులతో హెచ్‌ఎం తెలిపారు. ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం రాధాకృష్ణ, ఉపాధ్యాయులు గంగాధర్, మోతీలాల్, పరిపూర్ణచారి పాల్గొన్నారు.

సంస్కృతిని నేర్పకపోతే సంస్కార హీనులవుతారు



పాల్గొన్న విద్యార్థులు

- హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతీ స్వామి



మాట్లాడుతున్న హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతీ స్వామి

నిజామాబాద్ సిటీ: పిల్లలకు చిన్నతనం నుంచి మన సంస్కృతి నేర్పకపోతే సంస్కార హీనులవుతారని, నేర్పితే పురుషోత్తములవుతారని హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామీజి అన్నారు. బుధవారం నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ బాలయోగి కృష్ణ మహరాజ్ ఆధ్వర్యంలో 3 రోజులుగా జరుగుతున్న సంస్కృతి బోధన శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఆశీస్సులు అందించి ప్రసంగించారు. పిల్లలకు మనం ఏది నేర్పితే అది నేర్చుకుంటారని అందుకే మనం పిల్లలకి ధార్మిక జీవన విలువలను, సంస్కారాలను నేర్పాలని దాని వల్ల కుటుంబం బాగుంటుందని, తద్వారా సమాజం సుభిక్షంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు ఉచితంగా సంస్కారాలను బోధించేందుకు ఈ సంస్కృతి బోధన శిబిరాన్ని నిర్వహిస్తున్న బాలయోగి కృష్ణ మహరాజ్ కృషి అభినందనీయమన్నారు. రేపటితో ఈ శిక్షణ శిబిరం పూర్తవుతుందని నిర్వాహకులు తెలిపారు.

అంగన్‌వాడిలో అన్నప్రాశన



పిల్లలకు అన్నప్రాశన చేస్తున్న అంగన్‌వాడి సూపర్‌వైజర్ నందిని

నిజామాబాద్ సిటీ: అంగన్‌వాడి బడి బాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాలలో బుధవారం చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని చంద్రశేఖర్ కాలనీ అంగన్‌వాడి కేంద్రంలో సూపర్‌వైజర్ నందిని ఆధ్వర్యంలో చిన్నారుల తల్లులతో కలిసి బడి బాట ర్యాలీ, అవగాహన నిర్వహించారు. 3 సంవత్సరాలు పైబడిన పిల్లలను అంగన్‌వాడి కేంద్రాలకు పంపాలని కోరుతూ ర్యాలీ కొనసాగింది. అనంతరం అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బడి బాట కార్యక్రమం ఈ నెల 12 వరకు కొనసాగనుందని సూపర్‌వైజర్ నందిని తెలిపారు.

కాలూర్ మినీ ట్యాంక్‌బండ్ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కవిత

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం కాలూర్(ఒకటోడివిజన్)లో మినీ ట్యాంక్ బండ్ పనులను బుధవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరిశీలించారు. రెండు సంవత్సరాల క్రితం మినీ ట్యాంక్‌బండ్ పనులకు కవిత భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ట్యాంక్‌బండ్‌పై జరిగిన పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మినీ ట్యాంక్‌బండ్ కాలూర్, ఖానాపూర్ ప్రజలతో పాటు, నగర ప్రజలకు ఎంతో ఆహ్లాదాన్ని అందిస్తుందని అన్నారు. నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ వైశాలిని రెడ్డి తదితరులు ఉన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత ధర్పల్లి యూత్



కప్ అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

సిరికొండ: హుస్సేన్‌నగర్ గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీలో ధర్పల్లికి చెందిన యూత్ జట్టు విజేతగా నిలిచింది. టోర్నీలో 28 జట్లు పాల్గొనగా బుధవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో ధర్పల్లి యూత్ జట్టు, ఇందల్వాయి మండలం లోలం గ్రామానికి చెందిన యూత్ జట్టు తలపడ్డాయి. ధర్పల్లి యూత్ జట్టు నిలిచింది. విన్నర్ జట్టుకు కప్‌తో పాటు రూ.8 వేల నగదును, రన్నర్ జట్టుకు కప్‌తో పాటు రూ.1,500 నగదును నిర్వాహకుల తరపున ఎంపీటీసీ గోవర్ధన్, సర్పంచ్ లక్ష్మీలు అందజేశారు. యంగ్ లీడర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మోతె నవీన్‌రెడ్డి, జయానంద్, రణధీర్ పాల్గొన్నారు.

సమాచారం..

9న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

నిజామాబాద్‌అర్బన్: ఈనెల 9న మధ్యాహ్న భోజన కార్మికులు కలెక్టరేట్ వద్ద చేపట్టే నిరసనలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. బుధవారం ధర్నా చౌక్‌లో 3వ రోజు మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన ప్రదర్శన చేశారు. బకాయి బిల్లులను నేటికీ చెల్లించకపోవడం బాధాకరమన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి. నర్సింగరావు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు

చెరువుల పండుగను విజయవంతం చేయాలి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం నిర్వహించే చెరువుల పండుగకు ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీవో లింగం బుధవారం తెలిపారు. మండలంలో 12 చెరువుల వద్ద కార్యక్రమాలను ఏర్పాటు చేశామని, ఆ చెరువులకు ఇన్‌ఛార్జిలను నియమించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని, భోజనాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

నియామకం



మూడా రవి



బొడ్డు సత్యనారాయణ

నిజామాబాద్‌నాగారం: జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మూడా రవి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా బొడ్డు సత్యనారాయణలను నియమిస్తూ బుధవారం జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున్, రాష్ట్ర అధ్యక్షుడు మాడా రాజాలు ఉత్తర్వులు జారీ చేశారు. కార్మికుల సమస్యలను గుర్తించి, జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల సమక్షంలో సమస్యలను పరిష్కరించి చేనేత సంఘం బలోపేతానికి కృషి చేస్తామని వారు అన్నారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మాడ రాజా, ప్రధాన కార్యదర్శి కోట దామోదర్, గౌరవాధ్యక్షులు తిరందాసు వేణుగోపాల్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

అవగాహన కల్పించాలి

రుద్రూర్: గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య అన్నారు. కోటగిరి మండలం హంగర్గఫారంలో నిర్వహిస్తున్న శిబిరాన్ని బుధవారం సందర్శించారు. కంటి పరీక్షలు పరిశీలించారు. కంటి పరీక్షలు చేయించుకునేటట్టు ప్రచారం చేయాలని సూచించారు.

డిగ్రీ కళాశాలలో దశాబ్ది ఉత్సవాలు



డ్యాన్సులు చేస్తున్న కళాశాల విద్యార్థులు

ధర్పల్లి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ధర్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు బుధవారం తెలంగాణ జానపద పాటలకు డాన్సు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆట పాటలతో అందర్నీ అలరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకట కిషన్, కళాశాల కల్చర్ కమిటీ సభ్యులు శారద, బి.మహిపాల్, గంగా మోహన్, అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

లక్ష్మీనర్సింహ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగర శివారులోని బోర్గాం(పి) 5వ డివిజన్‌లో కిసాన్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం లక్ష్మీ నర్సింహ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్,స్థానిక కార్పొరేటర్ సౌజన్య రాజశేఖర్‌రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారు మోహన్, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు అతిథులను సన్మానించారు. డీసీసీబీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచులు చిట్టి సాయిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బంటు గంగదాస్, పల్లె శ్రీనివాస్, చిట్టి నారాయణరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

సంకష్టహర చతుర్థి పూజలు



నిజామాబాద్‌సిటీ: నగర శివారులోని బొడ్డెమ్మ చెరువు దగ్గర(ఖిల్లా రామలయం) గల మహాగణపతి దేవాలయంలో బుధవారం సంకష్టహర చతుర్థి పురస్కరించుకుని స్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకం, గరిక పూజ, సింధూరం సమర్పణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ చైర్మన్ చిలుముల భూషణ్ చారి, అర్చకులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్టు కాలనీ హనుమాన్ ఆలయంలో బుధవారం భక్తి శ్రద్ధలతో ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. పురోహితులు ఆంజనేయశర్మ, దినేష్ శర్మలు ఆలయ సంప్రోక్షణ, పాత ధ్వజ స్తంభ తొలగింపు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నలుగురు దంపతులతో యజ్ఞం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల శివరాజ్, అశోక్, రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు

రామకృష్ణాపూర్: మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి 9వ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు బుధవారం ముగిశాయి. పోటీల్లో ఉమ్మడి ఎనిమిది జిల్లాల జట్లు పాల్గొనగా నల్గొండ జట్టు ప్రథమ స్థానం, నిజామాబాద్ జట్టు ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కుమారస్వామి, రిటైర్డ్ ఏసీపీ రవికుమార్ ముఖ్య అతిథులుగా హాజరై బహుమతులు ప్రదానం చేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,900	వెండి (కిలో)	75,600
22 క్యారెట్స్	57,072		- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	క్యాప్సికం	40	60
బెండకాయ	30	50	గాజరుగడ్డ	35	50
జీరకాయ	30	50	పచ్చిమిర్చి	50	60
దొండకాయ	15	30	దోసకాయ	25	50
జెర్మినుకాయ	120	140	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	35	50	గోబిగడ్డ	15	30
వంకాయ	20	40	గోబిపువ్వు	20	40
పాలకూర	30	50	బీట్‌రూట్	25	50
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	50	70	చిక్కుడుకాయ	50	70
పుదీనా	60	80			- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పరేషాన్-1.30, 4.30; బిచ్చగాడు - 2 10.30
స్క్రీన్-2	అహింస - 10.30; మేమ్ ఫేమస్ - 01.35; స్పైడర్ మాన్ ఆక్రాస్ - 4.30; పరేషాన్ - 7.30 10.30
స్క్రీన్-3	మేమ్ ఫేమస్ -10.30, 4.30,7.30, 10.40 ; అహింస -01.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	స్పైడర్ మాన్ ఎక్రాస్(తెలుగు)-10.00 (ఇంగ్లీష్) - 1.05, 7.20, 10.25; మేమ్ ఫేమస్ - 4.10
స్క్రీన్-2	జర హట్‌కే జర బచ్‌కే (హిందీ) - 10.15; ఫాస్ట్ ఎక్స్ (3డీ - ఇంగ్లీష్) 1.10; పరేషాన్ - 4.10; 2018 -07.05- మేమ్ ఫేమస్ 10.15
స్క్రీన్-3	మేమ్ ఫేమస్ -10.25; 2018 -1.35 ; చక్రవ్యూహం - 8.00; అహింస - 9.50, 10.30
స్క్రీన్-4	పరేషాన్ -10.45; జర హట్‌కే జర బచ్‌కే (హిందీ) - 1.40, 7.25; నేను స్టూడెంట్ సర్ -4.35, 10.20
దేవి	బిచ్చగాడు2
నటరాజ్	స్పైడర్‌మ్యాన్ (తెలుగు)
లలితామహల్	పరేషాన్
విజయ్	2018(తెలుగు)